
# న్యాయవాది బాధ్యతల్లోకి...
# రిటైర్డ్ హెచ్ఎం డా. అతీఖ్ అహ్మద్


TG LAWCET & PGLCET - 2025
Telangana Law & PG Law Common Entrance Test
Conducted by Osmania University, Hyderabad on behalf of TGCHE
HALL TICKET
(Information as furnished by the Candidate)

LAWCET 3 YEARS

| | | |
|---|---|---|
| Candidate's Name | : | M ATEEQ AHMED |
| Father's Name | : | MD RAFEEQ |
| Mother's Name | : | MAHAMOODA BEGUM |
| Registration No | : | 2513151822 |
| Date of Birth | : | 21/03/1963 |
| Address | : | 1-10-87/4/F1, SS GUTTA NEAR MALABAR GOLD SHOP MAHABUBNAGAR MAHABUBNAGAR TELANGANA 509001 |

Hall Ticket Number: 12512402007
Category: BC_E
Gender: MALE
Local Status: LOCAL ( OU AREA I.E. TELANGANA STATE)

| Test Date & Time | Test Centre |
|---|---|
| 06-06-2025 (FRIDAY) 09:30 AM TO 11:00 AM Reporting Time:08:00 AM | 38704 - CHAITANYA DEEMED TO BE UNIVERSITY CHAITANYA DEEMED TO BE UNIVERSITY, 6-100/5,HIMAYATHNAGAR VILLAGE, MOINABAD MANDAL,RANGA REDDY DISTRICT, HYDERABAD, TELANGANA, 500075 |

Signature of the Candidate
(To be Signed in the presence of the Invigilator)
CONVENER

**టీ మీడియా, జూన్ 6, వనపర్తి బ్యూరో :** వయస్సు అడ్డంకి కాదు విద్య అంటే నిత్య సాధనమే 63 ఏళ్ల మాజీ హెడ్ మాస్టర్ డా. అతీక్ అహ్మద్ టీఎస్ లా సెట్ రాసి కొత్త న్యాయయానం వైపు ప్రయాణం.ఆయన వయసు 63 ఏళ్ళు. మాజీ హెడ్ మాస్టర్. విశ్రాంతి తీసుకోవలసిన ఈ వయసులో కూడా అవిశ్రాంతంగా కృషి చేస్తూ విశ్రాంతి కే సెలవిచ్చారు. తన 35 ఏళ్ల ఉపాధ్యాయ వృత్తి లో ఉత్తమ విద్యాబోధనే అభ్యాసంగా చేసుకున్న ఒక ఆదర్శ గురువు. పదవీ విరమణ అనంతరం కూడా చదువుతోనే జీవితం కొనసాగిస్తున్నారు.ఆయనే డా. అతీక్ అహ్మద్. విద్యావేత్తగా, వేలాది మంది విద్యార్థుల జీవితాన్ని తీర్చిదిద్దిన ఉత్తమ ఉపాధ్యాయుల్లో ఒకరు.ఇప్పుడు 63 ఏళ్ల వయసులో టీఎస్ లా సెట్ పరీక్ష రాసి, న్యాయవిద్య వైపు అడుగులు వేసి, సమాజానికి మరో కోణంలో సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ఆశయం ఆత్మవిశ్వాసం అవిశ్రాంత పోరాటం.చదువు అనేది ఒక వయసులో పూర్తయ్యేదే కాదు, అది జీవితాంతం కొనసాగే పయనం. డా. అతీక్ అహ్మద్ ఈ మాటలకి సజీవ ఉదాహరణ.సుదీర్ఘ కాల విద్యా బోధన సేవలో, ఎన్నో గౌరవాలు, ఇంకెన్నో సన్మానాలు మరెన్నో అవార్డులు పొందిన ఆయన, పదవీ విరమణ అనంతరం విశ్రాంతి కోరలేదు. ఉపాధ్యాయుడు , నిత్య విద్యార్థి అని నిరూపిస్తున్నారు.తనలో నూతన ఆశయాన్ని నాటుకొని, న్యాయరంగంలోకి అడుగుపెట్టి, న్యాయం కోసం పోరాడే ప్రజల పక్షాన నిలవాలనే ఆత్మీయ తపనతో లా కోర్సులో చేరాలని ఉబలాటపడుతున్న డైనమిక్ పర్సన్. అందులో భాగంగా శుక్రవారం నాడు జరిగిన టీఎస్ లా సెట్ ప్రవేశ పరీక్ష రాయడం గర్వకారణం మాత్రమే కాదు,వఅభినందించ దగ్గ సంఘటన.ఉద్యోగ జీవితం మొత్తం ఉద్యోగ/ఉపాధ్యాయుల సమస్యలు, సర్వీస్ మ్యాటర్, పెన్షన్ ప్రతిపాదనలు తో పాటు ప్రమోషన్ వివాదాలపై నిపుణంగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగుల క్లిష్టమైన సర్వీస్ సమస్యలు , ఫైళ్లను పరిష్కారించడంలో అందే వేసిన చేయి ఆయనది. ఆప్త మిత్రునిగా అనేకులను ఆదుకొని, సహాయపడిన ఆయన అనుభవం వెలకట్టలేనిది.



సరికొత్త కొత్త అడుగుఇప్పుడు అదే అనుభవాన్ని న్యాయరంగంతో మిళితం చేసి, కోర్టు ప్రాంగణంలో బాధితుల తరఫున న్యాయం కోరే న్యాయవాదిగా మారాలని ఆయన ఆశయం. సామాన్య ప్రజలు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, అన్యాయానికి గురైనప్పుడు వారికి లీగల్ సపోర్ట్ అందించడమే తన ధ్యేయం అంటున్నారు.

**సామాజిక బాధ్యతతో నిండి ఉన్న వ్యక్తిత్వం**

తన మాటల్లో మాధుర్యం, తన ఆలోచనల్లో స్పష్టత , సమాజాన్ని ప్రేమించే మనస్తత్వం, నిరంతర కృషిని ఆరాధించే ఆత్మవిశ్వాసం ఆయన ప్రత్యేకత. సామాన్యుడికి తన పరిజ్ఞానం ఉపయోగపడాలనే తపన ఆయనను నిత్యం శోధనలో ఉంచుతోంది.వయస్సు ఒక సంఖ్య మాత్రమే. నేర్చుకోవాలన్న తపన ఉంటే ఏ వయసులోనైనా మనం కొత్త ప్రయాణం ప్రారంభించవచ్చు" అని ధైర్యంగా చెబుతున్నారు, ఈ మాజీ హెడ్ మాస్టర్....డా. అతీక్ అహ్మద్. జీవితాన్ని అర్థవంతంగా మార్చుకో వాలంటే, నిరంతరం విజ్ఞానం సంపాదిస్తూ, సమాజానికి సేవ చేస్తూ ఉండాలి.అనే సందేశాన్ని ఆయన జీవితం ద్వారా ఇవ్వడంలో మనం గర్వించాల్సిన అవసరం ఉంది.స్ఫూర్తిదాయక జీవితం ప్రతి తరానికి మార్గదర్శనంపదవీ విరమణ చేసి విశ్రాంతి కోరే వయసులో, ఆయన తిరిగి " బడి బాట" పట్టారు. ఈసారి లా కాలేజీకి! కోర్టు ప్రాంగణంలో అడ్వకేట్ గౌనులో న్యాయం కోసం వాదించడానికి సిద్ధమవుతున్నారు.

**చదువుతో జీవితం, సేవతో జీవన సార్థకత**

డా. అతీక్ అహ్మద్ ఈ ప్రయాణం ప్రతి ఒక్కరికి ఒక బోధనం. ప్రత్యేకించి యువతకు ఇది ఒక పాఠం , ఆదర్శం కలలు కంటూ, కష్టపడి సాధించాలన్న సంకల్పం ఉంటే ఏదైనా సాధ్యమే! అతీక్ సార్ ను , అభినందనలతో ముంచెత్తడం ముఖ్యం కాదు ఆయనను అనుసరించడమే , ఆయనకు మనమిచ్చే నిజమైన గౌరవం.



## ప్రతి నెల వైద్య పరీక్షలు చేయించుకోవాలి

### -జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రసన్న కుమారి

**టీ మీడియా,జూన్ 6,గోదావరిఖని :** రోగ లక్షణాలు లేకపోయినా ప్రతి నెలా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అన్న ప్రసన్న కుమారి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు.వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం రామగుండం పట్టణ ఆరోగ్య కేంద్రంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ...నిత్యం అపరిశుభ్ర పరిస్థితుల్లో పని చేసే పారిశుద్ధ్య కార్మికులకు వ్యాధుల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ప్రతి నెలా పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు.ఈ సంధర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు రామగుండం నగర పాలక సంస్థ తరపున ఔట్ పేషంట్ కార్డులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి,పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు షాదిక్,సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్,మెప్మా కమ్యూనిటి ఆర్గనైజర్లు శ్వేత,ఊర్మిళ,ప్రియ దర్శిని,సానిటరీ జవాన్ సోమేశ్వర్,మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.




## ప్రవేట్ బడులు వద్దు -ప్రభుత్వ స్కూల్ ముద్దు

**టీ మీడియా, జూన్ 6 ,మెదక్ జిల్లా ప్రతినిధి:** గజగట్లపల్లి పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించిన గ్రామప్రజలు ఉపాధ్యాయుడు గాలయ్య గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ, సంతోష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఏనుగుల వసంత వడ్ల స్వప్న విద్యా కమిటీచైర్మన్, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, బండారి లక్ష్మి ఎరుకల పెంటమ్మ ఆశావర్కర్, తలారి రాజమణి గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, రెడ్డి ప్రవీణ్ బండారి సుధాకర్ ముంద్రాతి సాయి గిరికల వెంకటయ్య గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. బడి ఈడు పిల్లల్ని తప్పకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని సూచించడం జరిగింది.




## సిపిఎం గుర్తింపును రద్దు చేయాలి

### బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్

**టీ మీడియా, జూన్ 6, వనపర్తి బ్యూరో :** ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి అంటే ఖగార్ ఆపరేషన్ ను మరింత బలోపేతం చేయాలని బీజేపీ కార్యాలయం లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ ఆరోపించారు.దేశం ఒక వైపు ఉగ్రవాదాన్ని అంతమొందించే పనిలో ఉంటే మరోవైపు దేశంలో దేశద్రోహులు మరింత బలబడి పోతున్నారు కారణం నీతి , న్యాయం దేశ ప్రజల తో మంచి సమన్వయ పాలనతో కూడిన రాజకీయ పార్టీ ఏదైతే ఉండి బలంగా పనిచేస్తుందో అప్పుడు దేశంలో మరింత దేశద్రోహులు పుట్టుకొస్తారు అని వాజ్పేయి అన్నారు.దేశ సార్వభౌమధికారాన్ని, సమగ్రతను కాపాడాల్సిన రాజకీయ నాయకులే వారి ఓటు బ్యాంకు కోసం నీచమైన పాలన ను వారి వంకర బుద్ధితో కొనసాగిస్తున్నారు.హక్కుల పేరిట అడవుల్లో ఉండి దొంగచాటున అక్కడ చెట్లను ,ఇక్కడ మనుషులను నరికే హక్కు నక్సలైట్ , మావోయిస్ట్ లకు ఎవరు ఇచ్చారు అని మేము ఇవాళ కమ్యూనిస్టు పార్టీలను ప్రశిస్తున్నాం.ఖగార్ పేరిట కేంద్రం అన్ని రాష్ట్రాల ప్రభుత్వాల సహకారంతో మావోయిస్టు , నక్సలేట్ లను ఎర్రసైన్యాన్ని ఏరిపారేస్తుంటే తెలంగాణ లో మాత్రం సిపీమ్,కాంగ్రెస్ ,బీఆర్ఎస్ పార్టీలు ఎందుకు వ్యతిరేకిస్తున్నాయి ఎందుకు సహకరించడం లేదో ప్రజలు గమనిస్తున్నారు.వాళ్లపై దాడుల వెనక మీ హస్తం ఏమిటి మీ నాయకులకు ఆ దేశ ద్రోహులకు మధ్య తారతమ్యాన్ని ప్రజలకు వివరించాలి గత నెల 21 నుండి ప్రారంభమైన ఈ ఆపరేషన్ లో వేల మంది సైనికులు ఎన్నో రకాల అడ్డంకులను అడ్డుకొని సరిహద్దు ప్రాంతాల్లో నివాస్తున్న జనారణ్యాన్ని, ప్రభుత్వ పాలన ను ఇటు ప్రజల ప్రాణాలను నాశనం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు.మీలాంటి నీచమైన రాజకీయాలతో సహకరించకపోయిన పరవాలేదు కానీ వ్యతిరేకించడం మంచిది కాదు అని ఆరోపించారు.అడవుల్లో కాదు ఈ ఆపరేషన్ ను సిపీఎం పార్టీ కార్యాలయాల్లో వారి ఇంట్లో సోదాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తున్నాం దేశ ద్రోహులకు మద్దతుగా మాట్లాడుతున్న వంటి పార్టీలపై చర్యలు తీసుకోవాలని సీపీఎం పార్టీ గుర్తింపు ను రద్దు చేయాలని అధికారులను మేము కోరుతున్నాం.ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి అంటే ఉగ్రవాదులను ,దేశ ద్రోహులు ఏరిపారేయాలి అని దాని అన్ని పార్టీలు సహాకారం ఉండాలని అపుడే మనం ప్రజలకు నిజమైన పాలన అందించగలమని కోరుతున్నాం అలాగే ఆపరేషన్ ఖగర్ ను పొడిగించాలని ముమ్మర తనిఖీలతో మరింత బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం.అంతే కాకుండా నక్సలైట్ లకు మావోయిస్ట్ లకు ఎవరైనా ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు ఇచ్చిన వారికి సోషల్ మీడియాలో మద్దతుగా పోస్ట్ లు పెట్టిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం పెద్ద ఎత్తున నిరీక్షణ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**టీ మీడియా,జూన్ 6,గోదావరిఖని :** చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ని,తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ శుక్రవారం కలిసి సింగరేణిలో కాంట్రక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన వివరించి వారికి ఎలక్షన్ల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారికి 22 జీవో లేద హై పవర్ కమిటీ వేతనాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించాలని కోరారు.వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించి సింగరేణి కాంట్రక్టు కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని,వారు గత ప్రభుత్వంలో ఎదుర్కొంటున్న సమస్యలు మేము గమనించి వారికోసం మేము అసెంబ్లీలో కూడా మాట్లాడమని తప్పకుండా వారికి,న్యాయం చేస్తామని వివేక్ వెంకటస్వామి మాట ఇవ్వడం జరిగింది.సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని తెలంగాణ కాంట్రక్టు కార్మికుల సంఘం.టి సి కే ఎస్ డిమాండ్ చేస్తున్నది.ఈ కార్యక్రమం లో కాంట్రక్టు కార్మికుల సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.





## బిసిఎఫ్ కార్మిక విభాగం పట్టణ అధ్యక్షులుగా నియామకం

**టీ మీడియా, జూన్ 6, వనపర్తి బ్యూరో :** వెనుకబడిన కులాల సమాఖ్య బీసీ ఫెడరేషన్ వనపర్తి పట్టణ కార్మిక విభాగం అధ్యక్షులుగా బొడ్డుపల్లి మన్యం నియామకం జరిగింది. బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్న రాములు ముదిరాజు శుక్రవారం బొడ్డుపల్లి మన్యం కు నియామక పత్రం అందజేశారు. బీసీ ఫెడరేషన్ అనుబంధ కార్మిక సంస్థను బలోపేతం చేస్తారని కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆశిస్తున్నాను అని చెన్న రాములు ముదిరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు కే వెంకటేశ్వర్లు , అమడబాకుల రామన్ గౌడ్ మాజీ ఎంపీటీసీ , ఏర్పుల తిరుపతి , జిల్లా ప్రధాన కార్యదర్శి పెల్లి విల్లా తిరుపతయ్య యాదవ్ ,జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్ బాబు , పట్టణ నాయకులు పుట్టపాకుల బాలు , ఉందేకోటీ బీసన్న పాల్గొన్నారు.

## రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు

### -జిల్లా ఎస్పీ శ్రీ.డి.వి. శ్రీనివాస రావు



**టీ మీడియా, జూన్ 6 మెదక్ జిల్లా ప్రతినిధి :** మెదక్ జిల్లా పరిధిలో సామాజిక మార్గమాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.మెదక్ జిల్లా పోలీసు కార్యలయం లో జిల్లా ఎస్పీ డి. వి.శ్రీనివాస రావు ఐపీఎస్ మాట్లాడుతూ. రాజకీయంగాను, కుల, మత, ప్రజల భద్రతకు,శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు సామాజిక మార్గమాధ్యమాలలో తప్పుడు పోస్టులను షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్బుక్ ట్విట్టర్ ఇన్స్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు భావితరాలకు ఉపయోగపడే తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది కావున ఈ తరహా నేరలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం పరిశీలిస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని మెదక్ జిల్లా ఎస్పీ సూచించారు.

## సింగరేణి కమ్యూనిటీ హాలు భూమి పూజ

**టీ మీడియా,జూన్ 6,గోదావరిఖని :** రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ వీర్లపల్లి గ్రామంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు వీర్లపల్లి గ్రామంలో,శుక్రవారం సింగరేణి కంపెనీ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాలు కు భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సింగరేణి ఆర్జి 2 ఎస్ ఓటు జిఎం. మాలోతు రాముడు,డిజిఎం సివిల్ 7 ఎల్పి మైన్ అండ్ వకీల్ పల్లి ఏజెంట్ నెహ్రు, ఎన్విరాన్మెంట్ అధికారి సురేష్,14 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొక్కిరాల శ్రీనివాస్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాయమల్లు గౌడ్,పెనుగొండ వెంకటయ్య కమ్యూనిటీ హాల్ భూమి దాత,మాజీ కార్పొరేటర్ కందుల సతీష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్జున్ రావు,జంగ సంపత్ యాదవ్,కొత్తపల్లి రాజు, సొల్లు కుమార్,గౌస్,సింగరేణి అధికారులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.





## సి ఎమ్ ఆర్ ఎఫ్ చెక్కులను -అందజేసిన ఆవుల రాజిరెడ్డి

**టి మీడియా, జూన్ 6,మెదక్ జిల్లా ప్రతినిధి:** 7,41,000 సీఎంఆర్ఎఫ్ చెక్కులను నర్సాపూర్ పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో నేడు పీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ఆవుల రాజిరెడ్డి , చిలిప్ చెడ్ మండలానికి చెందిన లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు అందించిన ఆర్థిక సహాయాన్ని స్వీకరిస్తూ, తమ కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడంలో ఇది ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆవుల రాజిరెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించడమే మా లక్ష్యం. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు అండగా నిలవడం నేను గౌరవంగా భావిస్తున్నాను. నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడం నా కర్తవ్యం నా అదృష్టంగా భావిస్తున్నా నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరం. నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపుతా ఈ కార్యక్రమాలు ఎల్లప్పుడూ కొనసాగుతాయి," అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ లేక ఇబ్బందులు

- బిల్లులు రాలేదని మధ్యలోనే పనులు నిలిపివేత
- అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా షెడ్లు

**టీ మీడియా, జూన్ 6, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలో సమీకృత కూరగాయల మార్కెట్ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. కాంట్రాక్టర్ల అలసత్వం, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా అయ్యింది. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా జిల్లా కేంద్రంలోని పాతకోట మధ్య కందకం స్థలంలో నిర్మించిన కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయి. రూ. కోటి 26 లక్షల నిధులతో మొత్తం 143 షాపులు నిర్మించాల్సి ఉండగా పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఫిల్లర్ల దశ వరకు పనులు పూర్తి చేసి బిల్లులు రావడం లేదని పనులను నిలిపివేశాడు. దీంతో అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన షెడ్లు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. నిత్యం మందుబాబుల ఆగడాలు పెరగడంతో చుట్టుపక్కల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వనపర్తి జిల్లా కేంద్రంలో ఒక్కటంటే ఒక్కటి కూడా కూరగాయల మార్కెట్ లేకపోవడంతో రోడ్ల పై విక్రయాలు జరిగేవి. వనపర్తి జిల్లా ఏర్పడ్డాక మొట్టమొదటి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన శ్వేతా మహంతి 2018లో మార్కెట్ నిర్మాణానికి పూనుకున్నారు. గాంధీచౌక్ ప్రాంతంలో 16,21 వార్డులను అనుసరించి ఉన్న సంస్థానాధీశుల కాలం నాటి కందకం ప్రాంతం వృథాగా ఉండడంతో దాని ఉపయోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ భావించి. వెంటనే కందకంలోని అక్రమణలు తొలగించి రూ. కోటి 26 లక్షల నిధులు మంజూరు చేసి కూరగాయల మార్కెట్ నిర్మాణాన్ని ప్రారంభించారు. మొదట 23 షాపులను నిర్మించారు. పనులు తుది దశలో ఉండగానే కలెక్టర్ బదిలీ కావడంతో మార్కెట్ ప్రారంభానికి నోచుకోలేదు. అయితే వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కందకం ప్రాంతాన్ని పూర్తిగా వినియోగంలోకి తీసుకురావాలని గాంధీచౌక్ నుంచి మారెమ్మ కుంట వరకు కూరగాయల మార్కెట్ తో పాటు మాంసం దుకాణాలను సైతం ఏర్పాటు చేయాలని ఎస్సీ ఎస్టీ నిధుల ద్వారా రూ.5 కోట్లను మంజూరు చేయించారు. అయినా పనులు జరగక నిరుపయోగంగా మిగిలిపోయింది. కూరగాయలు విక్రయించే వ్యాపారులు యధావిధిగా రోడ్లపైనే అమ్మకాలు చేపడుతుండడంతో పట్టణ ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులను తట్టుకుంటూ కూ రగాయలు కొనడానికి తిప్పలు పడుతున్నారు.2021లో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. మొత్తం 143 షాపులు నిర్మించాల్సి ఉండగా పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఫిల్లర్ల దశ వరకు పనులు పూర్తి చేసి బిల్లులు రావడం లేదని పనులను అర్ధాంతరంగా నిలిపివేశాడు. దాంతో పిల్లర్లకు వేసిన ఇనుప సీకులు దొంగల పాలు అవుతున్నాయి. దీంతో కందకంలో నిర్మించ తలపెట్టిన మార్కెట్ కథ కంచికి చేరినట్లుగా అయింది. గతంలో నిర్మించిన షెడ్లు వృథాగా మారడంతో మందుబాబులకు అడ్డాగా మారి అసాంఘిక కార్యక్రమాలకు నెలవుగా మారింది.జిల్లా కేంద్రంలో కూరగాయల మార్కెట్ నిర్మాణం పనులు నిలిచి పోవడంతో ప్రజల ఇక్కట్లు మళ్లీ మొదటికే చేరినట్లు అయింది. ఈ ప్రభుత్వంలోనైనా కంధకంలో చేపట్టిన మార్కెట్ పనులు సైతం పూర్తి చేస్తే పట్టణానికి మార్కెట్ ఉపయోగ పడతుందని, ఇప్పటికైనా అధికారులు త్వరగా పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.







# శ్రీశైలం డ్యామ్ భద్రమేనా..?

## -వరుసబెట్టి నిపుణులు పరిశీలన



**టీ మీడియా,జూన్ 6 , శ్రీశైలం:** 45 ఏళ్ల కిందట కట్టిన శ్రీశైలం రిజర్వాయర్‌ను 30 ఏళ్లుగా ఒక సమస్య వేధిస్తోంది. ఇప్పుడది ముదిరి.. డ్యామ్ భద్రతనే సవాల్ చేస్తోంది. ఇదే భారీ గొయ్యి. శ్రీశైలం రిజర్వాయర్ ఫ్యూచర్‌ని సందేహాస్పదంగా మారుస్తోంది. వరుసబెట్టి నిపుణులు రావడం.. పరిశీలించడం.. నివేదికలివ్వడం.. వెళ్లడం. ఇప్పుడు %జబ్రా=% సైంటిస్టుల వంతొచ్చింది. ఇంతకీ శ్రీశైలం డ్యామ్ భద్రమేనా? ప్లంజ్ పూల్ సమస్యకు తెర పడే మార్గమెక్కడ..? అన్నదీ చర్చనీయాంశంగా మారింది.శ్రీశైలం రిజర్వాయర్.. రాష్ట్రంలోనే అత్యంత కీలకమైన జలాశయాల్లో ఒకటి. లక్షలాది ఎకరాల సాగుకు ప్రధాన ఆధారమైన కీలకమైన ప్రాజెక్టును ఎన్నో ఏళ్లుగా వేధిస్తోంది ప్లంజ్ పూల్ సమస్య. దీంతో భవిష్యత్తులో డ్యామ్ భద్రతకే ప్రమాదం తప్పదన్న హెచ్చరికల నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తమైంది. గతంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ నేతృత్వంలో స్పెషల్ టీమ్ వచ్చి శ్రీశైలం జలాశయాన్ని పరిశీలిస్తోంది. అత్యవసరంగా చేపట్టవలసిన పనులపై ప్రభుత్వానికి నివేదికలు సమర్పించింది.

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జలాశయంపై దృష్టి సారించింది. ప్లంజ్ పూల్ సమస్యకు సంబంధించి సర్వే కోసం 14.7 కోట్ల రూపాయల నిధులు కూడా విడుదల చేసింది. ఇటు.. డ్యామ్ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవలే సెంట్రల్ డిజైనింగ్ ఆర్గనైజేషన్ జలాశయాన్ని సందర్శించి.. ప్రస్తుతం డ్యామ్ భద్రతకు ఎలాంటి ముప్పు లేదని భరోసా ఇచ్చింది.

కానీ.. డ్యామ్ ముందు భాగంలో 12 సిలిండర్లు దెబ్బతిన్నట్టు గుర్తించి.. వాటిని రీప్లేస్‌మెంట్ కోసం ప్రయత్నాలు జరిగాయి. ప్రస్తుతం పూణేకు చెందిన సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్తల బృందం సభ్యులు డ్యామ్‌ను పరిశీలిస్తున్నారు. ప్లంజ్ పూల్‌పై మ్యాథమెటికల్ సర్వే ద్వారా లోతును, వెడల్పును కొలుస్తున్నారు.

**అసలేమిటీ ప్లంజ్ పూల్?**

అసలేమిటీ ప్లంజ్ పూల్? శ్రీశైలం డ్యామ్ ఉనికిని ఎందుకు సవాల్ చేస్తోంది..? భారీ వర్షాలు, వరదల కారణంగా శ్రీశైలం డ్యామ్ ముందు భాగంలో లోతైన గుంత పడింది. గేట్లు ఎత్తినప్పుడు నీటి ప్రవాహానికి అడ్డంగా భారీ గొయ్యి ఏర్పడి ప్రమాదకరంగా మారుతుంది. ఈ తరహా గొయ్యిని ఇరిగేషన్ భాషలో ప్లంజ్ పూల్ అని పిలుస్తారు. 45మీటర్ల లోతు.. 270 వెడల్పు.. 400 అడుగుల పొడవున విస్తరించింది. 1996లో వచ్చిన భారీ వరదలతో ఏర్పడిన గొయ్యి ఆ తర్వాత.. 2009 నాటి వరదలతో మరింత విస్తరించింది. 25 లక్షల క్యూసెక్కుల వరద రావడంతో శ్రీశైలం డ్యామ్ ఓవర్‌ఫ్లో అవ్వడం అప్పట్లో సంచలనమైంది.శ్రీశైలం డ్యామ్ గేట్ల ముందు ఏర్పడిన ఈ గొయ్యి పునాదుల వరకు విస్తరిస్తే.. డ్యామ్ కొట్టుకుపోయే ప్రమాదం ఉందన్నది నిపుణుల ఆందోళన. సీడబ్ల్యూసీ, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ సంస్థలు సైతం ఈ మేరకు రిపోర్టులిచ్చాయి.

# బెస్ట్ అవైలబుల్ ప్రవేశం కొరకు దరఖాస్తులు



**టీ మీడియా,జూన్ 6 ,మెదక్ జిల్లా ప్రతినిధి:** బెస్ట్ అవైలబుల్ పాఠశాల ప్రవేశాలపై గిరిజన అభివృద్ధి అధికారి నీలిమ మాట్లాడుతూ 26 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు బెస్టు అవైలబుల్ పాఠశాలలో ప్రవేశానికి ధరఖాస్తులు చేసుకోవాలని , జిల్లాలో మొత్తం 49 ఖాళీలు ఉండగా అందులో 3వ తరగతిలో (25) సీట్లు, 5వ తరగతిలో (12) సీట్లు 8 వ తరగతిలో (12 )సీట్లు ఖాళీలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు మెదక్ జిల్లాకు చెందినవారు అయి ఉండాలని, బాలికలకు 33% సీట్లు రిజేర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయించ బడును. కావున ప్రవేశం కొరకు అన్ని గిరిజన తెగలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సూచించారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులకు సేయింట్ జోసెఫ్ హైస్కూల్ సంగారెడ్డి, శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం సిద్దిపేట పాఠశాల లలో ప్రవేశం కల్పిస్తామని వివరించారు. దరఖాస్తు ఫారాలను జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయం, ఇంటిగ్రేటేడ్ కలక్టర్ కాంప్లెక్స్, మెదక్ రెండవ అంతస్తు రూమ్ నెంబర్ ఎస్ 17 నందు ఈ నెల 09వ తేది నుండి పొందగలరని, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రుల సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో రూ.1,50,000/- లు మరియు పట్టణ ప్రాంతాల వారికి రూ. 2,00,000/- లలోపు ఉండాలని, దీనితో పాటు మీ సేవా నుండి పొందిన కులము, మున్సిపల్ లేదా తహసీల్దార్ లచే దృవీకరించబడిన పుట్టిన తేది దృవీకరణ పత్రము, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గత సంవత్సరం పూర్తి చేసిన తరగతి బోనఫైడ్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు మరియు 2 పాస్పోటు సైజు ఫోటోలు తప్పనిసరిగా జతపర్చవలెనని గిరిజన అభివృద్ధి అధికారి తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయంలో 17 సాయంత్రం 5గంటల లోపు అందజేయాలని, అదే విధంగా తేది: 20న ఉదయం 11-00 గంటలకు జిల్లా కలెక్టరు కార్యాలయం, మెదక్ నందు లాటరీ పద్ధతిన డ్రా తీసి విద్యార్థుల ఎంపిక నిర్వహించబడునని, ఎంపిక అయిన విద్యార్థుల జాబితా (సెలక్షన్ లిస్టు) తేది: 21-06-2025 రోజున జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయం, కలెక్టర్ కాంప్లెక్స్, మెదక్ నందు ప్రకటించబడునని, ఎంపిక అయిన విద్యార్థులకు మొదటి దఫా తేది : 24 , 27తేదిలలో కౌన్సిలింగ్ నిర్వహిస్తామని, ఇట్టి అవకాశాన్ని జిల్లా లోని గిరిజన విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సూచించారు.

## ఒక మార్పు అభివృద్ధికి మలుపు

- **మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ వి . సాయినాథ్**

**టీ మీడియా, జూన్ 6, మేడ్చల్** :దుండిగల్ మున్సిపల్ పరిధిలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఒక మార్పు అభివృద్ధికి మలుపు నినాదంతో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ వి . సాయినాథ్ మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్ కి దొమ్మర పోచంపల్లి లోని బస్తీ దవాఖానా వద్ద హెల్త్ క్యాంప్ నిర్వహించినారు, అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఇంటి నందే తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా చేసి మీ ఇంటికి వచ్చే స్వచ్ఛత ఆటోకి అందించాలని, బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేయవద్దని అలా వేసిన వారిపైన జరిమానా విధిస్తామని, మున్సిపల్ స్వచ్ఛ ఆటో నుంచి వచ్చి చెత్తను మున్సిపల్ డంపింగ్ యార్డ్ వద్ద ఉన్నటువంటి డి ఆర్ సి సి వద్ద తడి చెత్త పొడి చెత్తగా వేరుచేసి తడి చెత్తను కంపోస్ట్ చేయడం జరుగుతుంది పొడి చెత్తను రీసైక్లింగ్ కి పంపియడం జరుగుతుంది, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు వర్షాకాలంలో భాగంగా ముందస్తుగా శుభ్రపరచాలని, దోమల వ్యాప్తి చెందకుండా ముందుగా యాంటీ లార్వా మందును నీళ్లు నిలువ ఉన్న ప్రదేశాలలో చల్లాలని అదే విధంగా సాయంత్రం వేళలో ఫాగింగ్ చేయాలని, ప్రతి ఒక్కరూ శ్రమదానంలో భాగంగా మున్సిపల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా అందరూ మొక్కలు నాటాలని, మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి పబ్లిక్ టాయిలెట్లు ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని, అదేవిధంగా మున్సిపల్ రోడ్స్ మరియు డ్రైనేజీలు రిపేర్లు చేయాలని వివరించినారు, ఈ కార్యక్రమం లో కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ , మున్సిపల్ ఇంజనీర్ సురేందర్ నాయక్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్ ,వార్డ్ ఆఫీసర్లు మెప్మా మహిళ గ్రూప్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



## వృద్దురాలిని పరామర్శించిన మెకానిక్ శ్రీను



**టీ మీడియా, జూన్ 6, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణం 22వ వార్డు భగత్ సింగ్ నగర్ కాలని మస్జీద్ రోడ్డు లో నివాసం ఉండే ఖాజాబీ వారి నివాసంలో ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడటంతో కాలు విరగటంతో ఇటీవలనే కాలు ఆపరేషన్ చేయించుకొని వారి నివాసానికి వచ్చిన ఖాజాబీ ని వారి నివాసనికి వెళ్లి పరామర్శించి, దైర్యంగా ఉండాలని చెప్పిన 22వ వార్డు నాయకుడు మెకానిక్ శ్రీను.మెకానిక్ శ్రీనుని ప్రేమగా పలకరించి చేతిని కలిపి మీరు కరోనా సమయంలో చేసిన సేవలు మరువలేనివి అని పాత జ్ఞాపకాలని గుర్తు చేసింది.

## ఓపెన్ జిమ్ ల తో దృఢత్వం, ప్రశాంతత

- **ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**





**టీ మీడియా, జూన్ 6,మేడ్చల్:** జీడిమెట్ల డివిజన్ మహా నగర్ 132 ఎస్టేట్స్ లో సుమారు 11 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్, పార్కును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలకు ఆటవిడుపుగా, పెద్దలకు శారీరక, మానసిక ప్రశాంతత చేకూర్చడంలో పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కుత్బుల్లాపూర్ లోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, పార్కులను అభివృద్ధి చేశామని అన్నారు. 2023 ఎన్నికల్లో చేసిన అభివృద్ధిని చూసి మీరందరూ గెలిపించిన ఎమ్మెల్యేగా రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రా రెడ్డి, మహా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నార్లకంటి కుమార్, ఉపాధ్యక్షులు బి. రవీందర్, పి .సురేష్, ప్రధాన కార్యదర్శి డి. వెంకట్ రెడ్డి, కోశాధికారి ఎస్.ధర్మయ్య, సంయుక్త కార్యదర్శి కె. కవి రాజ్, ఈశ్వర్, సలహాదారులు శ్రీనివాస్, నర్సింగ్ రావు, గణేష్, కార్యనిర్వాహక కార్యదర్శి సత్యనారాయణ, వినోద్, శ్రీనివాస్, వెంకటేష్, రాజశేఖర్, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి మురళీ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, యేసు, ఆటో బలరాం, నదీమ్ రాయ్, కుంట వేణు, నారాయణ, కాలే గణేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, బాల మల్లేష్, మహిళా నాయకురాలు అరుణా రెడ్డి, ఇందిరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ కార్యకర్తను పరామర్శించిన విప్ అడ్లూరి లక్ష్మణ్

**టీ మీడియా, జూన్ 6,ధర్మారం :** కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్త మంకాలి ప్రతాప్ పాంక్రియాటిస్ వ్యాధితో కరీంనగర్ లోని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నడు.ప్రతాప్ ఆరోగ్య పరిస్థితి బాగాలేదని చికిత్స పొందుతున్నాడని ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ కు యూత్ అధ్యక్షుడు సోగాల తిరుపతి తెలియజేయగానే వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాస్పిటల్ కి వెళ్లి చికిత్స పొందుతున్న ప్రతాప్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం చికిత్స చేస్తున్న వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు పదే పదే సూచించారు.కార్యక్రమం లొ ధర్మారం మండలం యూవజన యూత్ అధ్యక్షుడు సోగాల తిరుపతి,గౌరి అనిత్, అఖిల్,మహేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోర్ వెల్ నుప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కోలన్



**టీ మీడియా,జూన్ 6,మేడ్చల్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని15వ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లోని మైనారిటీ వాసుల స్మశాన వాటికల పరిధిలో గత నెల నీటి సమస్యని ఉందాని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వారు వెంటనే కమీషనర్ తో తెలియజేసి మంజూరు చేయించారు. శుక్రవారం రోజు బోర్ వెల్ ను కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి . అనంతరం మైనారిటీ వాసులు నియోకవర్గ ఇంచార్జి హన్మంతన్నకు శాల్వతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, కోలన్ బాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సాయి రాజు, శ్రీనివాస్, సిద్దనోల్ల సంజీవరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ ఎర్రోళ్ల విష్ణు, సన్నీ, విజయ్, అలీ, ఫరీద్, మొహమ్మద్ మాజీబ్, మొహమ్మద్ షకీల్, సురేష్, భూమి రాజ్, ఎర్రోళ్ల యేసు, శంషుద్దీన్, పవన్, శివ, నిరంజన్, మూలాన, ఎండి పరమేష్, టీ సన్నీ పాల్గొన్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మెకానిక్ శ్రీను



**టీ మీడియా, జూన్ 6, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణం 22వ వార్డులోని ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన 22 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మెకానిక్ శ్రీను. వారు మాట్లాడుతూ ముస్లిం సోదరుల ముఖ్య పండుగలలో బక్రీద్ ఒకటి అని,బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని అన్నారు. అలాగే 22వ వార్డులోని పేద ముస్లిం సోదరులకు వారి నివాసలకు వెళ్లి నేరుగా కలుస్తు వారికి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపి 70 కుటుంబలకు సేమియా కిట్టు ను అందిచడం జరిగింది. కిట్టులో 1కేజీ చక్కెర, లీటర్ పాలు, సేమియా ప్యాకెట్, కాజు, బాదాం,కిస్మిస్, మునక్క ఉన్నాయని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మెకానిక్ శ్రీనుతో పాటు ఏర్వ మహేష్, వజిత్ అలీ ఖాన్, అరీఫ్ ఖాన్, సమీర్, నవాజ్, మీసాల ఆంజనేయులు, మురళి చారి తదితరులు పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మ ప్రజలను అనుగ్రహించాలి

- **ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**టీ మీడియా, జూన్ 6,మేడ్చల్:** సూరారం డివిజన్ 129 సూరారం గ్రామంలోని అయ్యప్ప కాలనీలో నూతనంగా నిర్మించిన బంగారు మైసమ్మ దేవాలయంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ బంగార మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, హేమలత సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, అయ్యప్ప కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా రెడ్డి, ఉపాధ్యక్షులు శివ కుమార్, కాలనీవాసులు శ్రీనివాస్ రెడ్డి, హనుమంత్ రావు, కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల విధులు సవాళ్లతో కూడుకున్నవి

- **జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



**టీ మీడియా, జూన్ 6, వనపర్తి బ్యూరో :** సుదీర్ఘకాలం సేవలు అందించడం అభినందనీయం. పోలీసుల వీధి నిర్వహణ సవాళ్లతో కూడుకున్నవని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. చిన్నంబావి పోలీస్ స్టేషన్ నందు హొంగార్డుగా పని చేస్తున్న లక్ష్మణ్ రావు శుక్రవారం రోజు హొంగార్డు విధులు నుండి ఉద్యోగవిరమణ పొందినారు. ఈ సందర్భంగా హొంగార్డు ను వారి కుటుంబ సభ్యుల, స్నేహితుల సమక్షంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. లక్ష్మణ్ రావు వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ పోలీసు డిపార్ట్మెంట్ నందు 20 సం.రాలపాటు సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్పవిషయమని, అభినందనీయం అని వారి సేవలను కొనియాడారు. ఈ ఉద్యోవిరమణ అనంతరము వారి కుటుంబ సభ్యుల అందరితో సుఖ సంతోషలతో గడపాలని అని, ప్రజా సేవలో పాల్గొనాలని కోరుకుంటున్నాము అని తెలిపినారు. ఎల్లప్పుడూ పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం కృషి చేస్తున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు, పదవి విరమణ చేసిన లక్ష్మణ్ రావు కుటుంబం సభ్యులు నాగలక్ష్మి, రవితేజ, అఖిల దివ్య, అరునిమ సుజీవన్ రావు, రఘు హర్ష గోపాల్ తదితరులు పాల్గొన్ని సన్మానం చేశారు.

## హెూటల్ ను ప్రారంభించిన -కొలన్ హన్మంత్ రెడ్డి



**టీ మీడియా, జూన్ 6,మేడ్చల్:** కుత్బుల్లాపుర్ నియోజకవర్గం డివిజన్ సూరారం లో నూతనంగా ఏర్పాటు చేసుకున్న తులిప్స్ హెూటల్ ని ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి . అనంతరం హెూటల్ యాజమన్యనికి శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు

## ఆస్పత్రిలో భోజనాలను పరిశీలించిన

- **సూపర్డెంట్ ఆర్ఎమ్ఓ శివ ప్రసాద్**




**టీ మీడియా, జూన్ 6, వనపర్తి బ్యూరో :** ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్లకు అందించే భోజనాలపై వివిధ పత్రికల్లో వచ్చిన కథనాన్ని చూసి తనిఖీల్లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ ఆర్ఎమ్ఓ శివ ప్రసాద్ ప్రభుత్వాసుపత్రిలో గల వంటశాలను పరిశీలించి తదుపరి అక్కడే భోజనం చేయడం జరిగింది. శుక్రవారం నాణ్యత లోపం అని పత్రికలో వచ్చిన వార్త అవాస్తవం అది కావాలని ఉద్దేశపూర్వకంగా ఎర్రగడ్డలో ఫుడ్ పాయిజన్ జరిగినంత మాత్రాన ప్రతి దగ్గర జరుగుతుందన్నట్టు అందరిపై బురద చల్లలనుకోవడం సబబు కాదని సూపర్డెంట్ ఆర్ఎంఓ చెప్పడం జరిగింది. కిచెన్ తనిఖీలో భాగంగా వాటర్ ఫిల్టర్, సీసీ కెమెరా, రైస్ క్వాలిటీ అన్ని చాలా బాగా మెయింటైన్ చేస్తున్నారని తెలిపారు. గుడ్లు,అరటి పండ్లు, డయాబెటిక్ పేషెంట్లకు చపాతీలు, కూరగాయలు అన్ని బాగానే ఉన్నాయని ఎప్పుడు ఇలాగే ఉండాలని ఆర్ఎమ్ఓ శివ ప్రసాద్ తెలిపారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

### - తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు భాస్కర్ మృతి



**టీ మీడియా ,జూన్ 6,బీజాపూర్ :** మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్?లో జరిగిన ఎదురుకాల్పుల్లో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు మైలారపు ఆదేలు అలియాస్ భాస్కర్ మృతి చెందాడు. ఆదేలు స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచ్చెర. ఆయనపై రూ.25 లక్షల రివార్డు ఉంది. ఈ ఆపరేషన్‌లో డీఆర్‌జీ, ఎన్‌టీఎఫ్, కోబ్రా బలగాలు పాల్గొన్నాయి..ఘటనా స్థలం నుంచి భద్రతా బలగాలు ఏకే-47, ఇతర ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ఎన్?కౌంటర్?లో చనిపోయిన ఆదేలు 1995 నుంచి మావోయిస్టు దళంలో పనిచేస్తున్నాడు. ఈ ఎన్?కౌంటర్ నుంచి మరికొందరు కీలక నేతలు తప్పించుకున్నట్లు సమాచారం. వీరి కోసం భద్రతా దళాలు గాలిస్తున్నాయి.ఈ ఏడాది ఆపరేషన్ కగార్ పేరుతో భద్రతా దళాలు నిర్వహిస్తున్న వరుస దాడులతో మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే పలువురు కీలక నేతలు ఎన్?కౌంటర్?లలో చనిపోయారు. గత నెల 21న బీజాపూర్-సుక్మా జిల్లాల సరిహద్దు అబూజ్‌మడ్‌లో జరిగిన భారీ ఎదురుకాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు సహా పలువురు మావోయిస్టులు మృతి చెందిన సంగతి తెలిసిందే. గురువారం నేషనల్ పార్క్ ఏరియాలోనే జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ మరో అగ్రనేత, కేంద్ర కమిటీ (సీసీ) సభ్యుడు తెంటు లక్ష్మీనర్సింహాచలం(65) ఎలియాస్ గౌతమ్ ఎలియాస్ సుధాకర్ ప్రాణాలు కోల్పోయారు.



## త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ

- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుభాకాంక్షలు**




**టీ మీడియా,జూన్ 6 ,మెదక్ జిల్లా ప్రతినిధి:** బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ సమాజంలో త్యాగ నిరతిని పెంపొందించడమే బక్రీద్ పండుగ ఉద్దేశమని అన్నారు. దైవ భక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటిచెపుతోందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుని పై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు ఈ పండుగను శాంతియుతంగా స్నేహపూర్వక వాతావరణం లో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు

## ఎస్పీకు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ రాహుల్



**-టీ మీడియా,జూన్ 6 ,మెదక్ జిల్లా ప్రతినిధి:** మెదక్ జిల్లా నూతన ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన .. శ్రీనివాస రావుకు శుక్రవారం సాయంత్రం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలో జిల్లా పాలనాధికారి రాహుల్ రాజ్ ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన ఎస్పీ గారిని జిల్లా కలెక్టర్ స్వాగతిస్తూ, అభినందనలు తెలియజేశారు.